# క్రై౦ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 203 గురువారం 02 - 04 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



## రిపోర్టర్లు కావలెను

క్రై౦ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349





# అజేయం...అజరామరం

**అమరావతి, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.

చంద్రబాబు ట్వీట్...

ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.




కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు

# నోటీసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎక్సైజ్ పాలసీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు ఢిల్లీ హైకోర్టుబుధవారంనాడు నోటీసులు పంపింది. ఎక్సైజ్ పాలసీ కేసులో సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ హాజరుకాలేదంటూ ఈడీ నమోదు చేసిన రెండు వేర్వేరు కేసుల్లో ఆయనను రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల నిర్దోషిగా ప్రకటించింది. దీనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ హైకోర్టులో సవాలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది.

ఈడీ పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన ఉద్దేశపూర్వకంగానే విచారణకు హాజరుకాలేదని ఈడీ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించి ట్రయల్ కోర్టు తప్పిందం చేసిందన్నారు. ఈడీ వాదనలు విన్న ధర్మాసనం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈనెల 29వ తేదీకి కేసును వాయిదా వేసింది.

దీనికిముందు, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌పై విచారణకు తగిన ఆధారాలు లేవంటూ ఫిబ్రవరి 27న విచారణ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీవాల్‌తో పాటు సిసోడియా, మరో 21 మందిని లిక్కర్ పాలసీ కేసులో నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా ప్రస్తుతం హైకోర్టు విచారణలో ఉంది.

## నాటో నుంచి తప్పుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం: ట్రంప్



**ఇంటర్నెట్ డెస్క్:** నాటో నుంచి తప్పుకునే అంశాన్ని తమ దేశం పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధంలో నాటో దేశాలు తమకు

2లో



2లో

కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా

## ఓటమి ఖాయం: మోదీ

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం



2లో

## చేనేత రంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది: డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు.

2లో



## ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి: ఎంపీ పురందేశ్వరి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. లోక్‌సభలో అమరావతి బిల్లుపై చర్చలో ఎంపీ మాట్లాడుతూ.. ఆనాడు చర్చ లేకుండా ఏపీ విభజన జరిగిందని అన్నారు. వైసీపీ

2లో

# కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా ఓటమి ఖాయం: మోదీ

గువాహటి: అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహుల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# నాటో నుంచి తప్పుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం: ట్రంప్

సహకరించడం లేదని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు నాటో నుంచి అమెరికా వైదొలిగే ఆలోచనలో ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇరాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యకు మిత్రదేశాలు మద్దతు ఇవ్వడం లేదని.. వాళ్లు విఫలమైనందు వల్లే ఆ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. నాటో కూటమిని కాగితపు పులిగా అభివర్ణించారు ట్రంప్. నాటో విశ్వసనీయతపై తనకు ఎప్పటి నుంచో చాలా సందేహాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా బ్రిటన్ యుద్ధనౌకల దుస్థితిపై ట్రంప్ నేరుగా విమర్శలు గుప్పించారు. 'మీకు నావికాదళమే లేదు. మీరు చాలా పాతబడిపోయారు. పైగా మీ వద్ద పనిచేయని విమాన వాహక నౌకలు ఉండేవి' అని ఎద్దేవా చేశారు. యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ రక్షణ వ్యయాన్ని పెంచాలా? అని సదరు రిపోర్టర్ ప్రశ్నించగా.. తానేమీ సలహా ఇవ్వనని, ఆయనకు నచ్చింది చేసుకోవచ్చన్నారు.

ట్రంప్ వ్యాఖ్యలపై యూకే ప్రధాని..

ట్రంప్ వ్యాఖ్యలపై బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌ను సదరు పత్రిక ప్రశ్నించగా.. నాటోకు తమ దేశం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. నాటో కూటమిని ఇప్పటివరకూ ప్రపంచం చూసిన అత్యంత సమర్థవంతమైన ఏకైక సైనిక కూటమిగా ఆయన అభివర్ణించారు. కొన్ని రోజులుగా తనపై, నాటో దేశాలపై ఎంతో ఒత్తిడి ఉందన్నారు. తాను తీసుకునే ఏ నిర్ణయమైనా బ్రిటిష్ జాతీయ ప్రయోజనాల కోసమే అని స్టార్మర్ స్పష్టం చేశారు.

# చేనేత రంగం బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది: డిప్యూటీ సీఎం పవన్

పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి బిల్లు కి కేంద్రం ఆమోదం తెలిపి అమరావతిని రాజధానిగా అధికారికంగా ప్రకటించిన సందర్భంగా ఈ చారిత్రాత్మక ఘట్టానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్నకు, బిల్లును ఆమోదించిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే తెనాలి.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. అమరావతి బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. ఈరోజు(బుధవారం) ఉదయం అమరావతి చట్టబద్ధత బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన చర్చలో ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు.

రైతుల త్యాగం చరిత్రలో నిలుస్తుంది: ఎంపీ అప్పలనాయుడు

అమరావతి రైతుల త్యాగం అపారమైందని ఎంపీ అప్పలనాయుడు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే అని ఎంపీ అప్పలనాయుడు తెలిపారు.

# ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి: ఎంపీ పురందేశ్వరి

హయాంలో రాజధానిపై తీవ్ర అస్థిరత నెలకొందని.. రాజధానిపై గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని విమర్శించారు. అమరావతి తొలి ప్రజా రాజధానిగా గుర్తింపు తెచ్చుకుందని ఎంపీ తెలిపారు. విభజన ఆగ్రహం నుంచి రాజధాని అమరావతి పుట్టిందని వెల్లడించారు. 29 వేలమంది రైతులు అమరావతి కోసం భూములు ఇచ్చారని.. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు ఎంపీ. వైసీపీ వచ్చాక అమరావతి భవితవ్యం అంధకారంలో పడిందని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో ఏపీలో అరాచక పాలన సాగిందని విమర్శలు గుప్పించారు. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని వైసీపీ నాశనం చేసిందన్నారు. అమరావతి కోసం రాజధాని రైతులు 1600 రోజులకు పైగా ఉద్యమించారని తెలిపారు. రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం నానా ఇబ్బందులు పెట్టిందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరించలేదన్న కాంగ్రెస్ విమర్శలు సరికాదన్నారు. రాజధాని కోసం కేంద్ర ప్రభుత్వం హడ్కో నిధులు విడుదల చేసిందని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

# నీలేశ్వరం పాలెంలో ప్రజల వద్దకి ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . 53వ రోజు నీలేశ్వర పాలెం లో గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను స్వయంగా విని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు మంచి సంతృప్తి వ్యక్తం చేశారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి చర్యలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే.ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం , అధికారులు ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కందులూరులో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటుకు బోరు త్రవ్వకం ప్రారంభం



**ప్రకాశం జిల్లా, ఏప్రిల్ 1 (క్రైమ్ కౌంటర్):** టంగుటూరు మండలం , కందులూరు గ్రామ పంచాయతీలో శుద్ధమైన తాగునీటి సదుపాయాన్ని కల్పించేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ సంస్థ ఐ టి సి లిమిటెడ్ సహకారంతో గ్రామానికి మంజూరైన ఆర్.ఓ. ప్లాంట్ నిర్మాణంలో భాగంగా బుధవారం బోరు త్రవ్వించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు దామచర్ల బసవయ్య మాట్లాడుతూ, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా ఆధునిక యంత్రాలతో ఆర్.ఓ. ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ తరపున ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన సదుపాయాలను కల్పించినట్లు వెల్లడించారు. ప్లాంట్ పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# చీరాల మున్సిపల్ మార్కెట్ వేలంపాట ఆలస్యం పై ఆర్డీఓకు వినతి



**చీరాల, ఏప్రిల్ 1 (క్రైమ్ కౌంటర్):** చీరాల పురపాలక సంఘ పరిధిలోని తోపుడు బండ్లు మరియు కూరగాయల మార్కెట్ వేలంపాట నిర్వహణలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు.నిన్నటితో మార్కెట్ వేలంపాటదారుల కాలపరిమితి ముగిసినందున, నేటి నుండి పురపాలక సిబ్బంది ద్వారా మార్కెట్ చీటీల వసూళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికే వేలంపాటను రెండుసార్లు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. పురపాలక సంఘం నోటీస్ బోర్డులో ప్రకటించిన ప్రకారం 07-04-2026న ఎటువంటి జాప్యం లేకుండా వేలంపాట నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షుడు బత్తుల అనిల్ తదితరులు సమర్పించారు.





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం నందు జేపీఎస్ శాస్త్రి గారిని మరియు నలబోతు వెంకటేశ్వర్లు గారి కుటుంబాలను పరామర్శించిన.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# చలివేంద్రాలను ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా గారు





సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం బొల్లవరం అడ్డ రోడ్డు నందు హోంగార్డు సుభాని గారి ఆధ్వర్యంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం బొల్లవరం అడ్డరోడ్డు లో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రం ను ప్రారంభించి హోంగార్డు సుభాని గారు 26 సంవత్సరాల నుండి చేస్తున్న సేవలను అభినందించి సత్కరించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు. శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో పాల్గొని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లకు ఆఫ్‌లైన్ నమోదు ప్రారంభం

### ప్రధానోపాధ్యాయులు జగదీష్ గుప్తా

### సత్తెనపల్లి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం



: క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ సత్తెనపల్లిలో 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల కోసం ఆఫ్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్ కుమార్ గుప్తా తెలిపారు.ప్రిన్సిపాల్ తెలిపిన వివరాల ప్రకారం నమోదు ప్రక్రియ ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 8 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పాఠశాల ప్రాంగణానికి వచ్చి నమోదు ఫారమ్ ను (అప్లికేషన్) పొందవచ్చు మరియు సమర్పించవచ్చు.పూర్తిగా నింపిన నమోదు ఫారమ్‌ను అవసరమైన అన్ని పత్రాలతో కలిసి ఏప్రిల్ 8 సాయంత్రం 4:00 గంటలలోపు పాఠశాలలో సమర్పించాలి. చివరి రోజు రద్దీని నివారించడానికి తల్లిదండ్రులు ఉదయం సమయంలోనే దరఖాస్తులను సమర్పించాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. ప్రవేశ అర్హతలు మరియు ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం తల్లిదండ్రులు పాఠశాల అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు అని పేర్కొన్నారు..

## ఉంగుటూరులో ప్రజల వద్దకు ప్రవీణ్






క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండలం ఉంగుటూరు లో జరిగిన " ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు - 100 గ్రామాలు" పర్యటన కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను విని పరిష్కార చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే. గ్రామంలో తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.త్వరితగతిన పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్ణీత సమయంలో ఇతర సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎండీవో టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, ఎమ్మార్వో డానియేలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మండలం లో సామాజిక పెన్షన్లు పంపిణి.



క్రైమ్ కౌంటర్ : రొంపిచర్ల ప్రతినిధి (జియంకె)- ప్రజల ముంగిటికే ప్రభుత్వం అన్న మాటలను తూచా తప్పకుండా ఆచరణలో చేసి చూపిస్తున్నారు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు. బుధవారం రొంపిచర్ల మండలం బుచ్చి పాపన్న వారి పాలెం గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఎమ్మెల్యే అరవింద బాబుతో కలిసి ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పెన్షన్లను గ్రామంలోని ఇంటింటికి తిరిగి వృద్ధులకు లబ్ధిదారులకు స్వయంగా అందించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతినెల రెండు లక్షల 70 వేల రూపాయల పైన పెన్షన్లను ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పి4 కార్యక్రమం ద్వార అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసారు.వేసవి దృశ్య గ్రామంలో మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,ఆర్డీఓ బాలకృష్ణ,ఐసిడిఎస్ పి డి.ఉమాదేవి, డి ఇ ఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా మరో చరిత్రాత్మక అడుగు




చీరాల, ఏప్రిల్ 1 (క్రైమ్ కౌంటర్):వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామంలో చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మంజూరు పత్రాలను చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హ్యాండ్‌లూమ్‌కు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా కార్మికులపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గిస్తున్నామని తెలిపారు. చేనేత రంగ సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,04,488 కుటుంబాలు (93,000 మగ్గాలు, 11,488 పవర్‌లూమ్ యూనిట్లు) ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయి. దీనివల్ల ప్రతి చేనేత కుటుంబానికి సంవత్సరానికి సుమారు ?8,640, పవర్‌లూమ్ యూనిట్లకు ?21,600 వరకు ఆదా కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద సుమారు ?150 కోట్ల ఆర్థిక భారం ప్రభుత్వమే భరిస్తోంది. చీరాల నియోజకవర్గంలోనే 4,404 మంది చేనేత కార్మికులకు ఈ పథకం ద్వారా ప్రత్యక్ష ప్రయోజనం చేకూరనుంది."నేతన్నల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం" అని ఎమ్మెల్యే మాలకొండయ్య స్పష్టం చేశారు.

## చేనేత కార్మికుల ఆత్మీయ సమావేశంలోఎమ్మెల్యే తెనాలి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిన నుండి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకురావడంతో చేనేత కార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని వారికి అభినందనలు తెలియజేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ .

## నరసయ్యను పరామర్శించిన నాయకులు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం కాశిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల నరసయ్య అనారోగ్యానికి గురవడంతో బుధవారం వారి ఇంటికి వెళ్లి పరమశించారు పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు తదితరులు

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏటుకురి బ్రహ్మయ్య





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలంలో పలు గ్రామాలలో అధికారులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ గల్లా బాబురావు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, రైతు సంఘం నాయకులు ఊ ఆంజనేయులు, ముంతాజ్, మద్దినేని వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలలోనే, ప్రజలతోనే ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : అచ్చంపేట మండలం నీలేశ్వరపాలెంలో 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ, సిసీ రోడ్లను ప్రారంభించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేసిన ఎమ్మెల్యే. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్న ఎమ్మెల్యే. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రానున్న రోజుల్లో ప్రణాళికా బద్ధంగా పని చేస్తామన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : అమరావతి మండలం ఉంగుటూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందించే పెన్షన్ పెంచడం పై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే. కష్టమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ లబ్ధిదారులకు భరోసా కల్పిస్తుందన్న ఎమ్మెల్యే.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, ఎంపీడీవో టీ. పార్వతి, ఎమ్మార్వో దానియేలు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాలని ప్రారంభించిన సర్పంచ్ రాజు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు గ్రామంలోని రెండు మూడు సచివాలయలను ప్రారంభించిన గ్రామ సర్పంచి గుడిపూడి రాజు మరియు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య ఎమ్మార్వో ఎన్. ధనలక్ష్మి, ఎంపీడీవో సాయి లీల, వడ్లమూడి అప్పారావు, మద్దినేని వెంకట సత్యనారాయణ, చెన్నుపాటి బుల్లిబాబు, నాదెండ్ల కల్పన ,షేక్ ముంతాజ్, మస్తాన్ షరీఫ్, షేక్ అజిముల్లా, ఎస్.కె రఫీ, మిర్జీ మౌలాలి, యువ నాయకులు షేక్ పర్వేజ్, కంచర్ల సుధాకర్ సచివాలయ సిబ్బందితో కలిసి ప్రారంభించారు.

## ఎమ్మెల్యే అరవింద బాబుపై కేసు నమోదు చేయాలి -డాక్టర్ గోపిరెడ్డి.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జియంకె)-పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పది గంటల పాటు బైఠాయించి, ఉన్నతాధికారుల విధులకు ఆటంకం కలిగించిన నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబుపై తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మీడియా సమావేశం లో గోపిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అరవింద బాబు ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధంగా ఉందని మండిపడ్డారు. ఎస్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేసిన రాద్ధాంతం అసహజంగా ఉందన్నారు.పల్నాడు జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జిల్లాలో పేకాట,గంజాయి లాంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహారిస్తూ వాటిని అడ్డుకుంటున్నాడని దీనివల్ల ఎమ్మెల్యే అరవింద బాబుకు అందుతున్న అక్రమ ఆర్థిక వనరులు నిలిచిపోయాయని ఆ కోపంతోనే ఎమ్మెల్యే ఈ రకమైన హల్చల్ సృష్టించారన్నారని విమర్శించారు.తన సిఫార్సులను అమలు చేయడం లేదన్న సాకుతో సాక్షాత్తు ఎస్పీ ఆఫీసులోనే పది గంటల పాటు బైఠాయించడం దారుణం అని సాధారణంగా ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు నియోజకవర్గ ప్రజల కొరకు అధికారులతో మాట్లాడి ప్రజలకు, వారికి కావలసిన పనులు చేయించుకోవడం సహజమేనని దానికి ఒక పద్ధతి ప్రకారం వెళ్ళాలే గాని ఇలా అధికారులను ఇబ్బందులకు గురిచేసి హల్చల్ చేయటం ఎంత మాత్రం సబబు కాదు అని అన్నారు. నియోజకవర్గంలోని అధికారులు తన మాట వినడం లేదని తనకు మరలా ఎమ్మెల్యే సీటు వస్తుందో రాదో అని తనను తాను నిరూపించుకోవడం కోసం ఒక అంతఃర్ మదనంతో ఈ చర్యకు పాల్పడ్డాడని అన్నారు.చర్చల కోసం ఐజీ స్థాయి అధికారి మరియు వారి పార్టీలోని పెద్దలు వచ్చినా వారిని కలవకుండా ఉండటం ఎమ్మెల్యే అపరిపక్వతకు నిదర్శనం అని అన్నారు.ఆఖరికి బాత్రూం తలుపులు పగలగొట్టాల్సిన దుస్థితి కల్పించడం ఐఏఎస్,ఐపీఎస్ అధికారులను అవమానించడమేనని తీవ్రంగా విమర్శించారు.గతంలోనూ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి అర్హత లేని వ్యక్తికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని నిబంధనలకు విరుద్ధంగా మొండిపట్టు పట్టారని నిబంధనల ప్రకారం కలెక్టర్



దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశాల ప్రకారం చేస్తాము అన్న ఆర్డీవో మాటలను కూడా ఆయన ఖాతరు చేయలేదన్నారు.ఒక సామాన్య వైఎస్ఆర్ సీపీ కార్యకర్త పోలీసుల విధులకు అడ్డుతగిలితే వెంటనే కేసులు పెట్టి జైలుకు పంపే ఈ ప్రభుత్వం ఇంత అరాచకానికి పాల్పడిన ఎమ్మెల్యేపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.చంద్రబాబు, లోకేష్ చెప్పేవి నీతులు,చేసేవి దౌర్భాగ్యపు పనులని డ్రగ్స్ కేసులో దొరికిన పుట్ట సుధాకర్ యాదవ్ పైనా,అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పైనా ఈ ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని గత వైసిపి ప్రభుత్వం హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందన్న వాళ్లు ఇప్పుడు రాష్ట్రంలో నడుస్తుంది ఏ రాజ్యాంగమో చెప్పాలన్నారు.రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ సంఘాల పెద్దలు మౌనం వీడి బయటకు రావాలన్నారు.ఈ కూటమి ప్రభుత్వానికి భయపడకుండా అధికారుల ఆత్మగౌరవాన్ని రక్షించాలని తక్షణమే ఎమ్మెల్యే అరవింద బాబుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు.

## రఘురామ అహంకారానికి కూటమి ప్రభుత్వం బలికావాల్సిందేనా

### రఘురామ కృష్ణంరాజుపై విద్వేష పూరిత ప్రసంగాల కింద కేసు నమోదు చేయాలి.

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్.

క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె.)-ఉప సభాపతి పదవిలో ఉండి ఒక వర్గానికి కొమ్ముకాస్తూ,దళితులపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్న రఘురామ కృష్ణంరాజు వైఖరి ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు విస్తాల జయరావు అధ్యక్షతన నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ అసెంబ్లీలో అందరినీ సమానంగా చూడాల్సిన ఉప సభాపతి వీధుల్లోకి వచ్చి కుల విద్వేషాలు రెచ్చగొట్టడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని రఘురామ కృష్ణంరాజు కు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని గోదా



జాన్ పాల్ స్పష్టం చేశారు. ఆకివీడులో ప్రశాంతంగా ఉన్న దళితులపై దాడులు చేయించడమే కాకుండా తిరిగి బాధితులైన 57 మంది దళితులపైనే నాన్-బైలబుల్ కేసులు పెట్టించడం రఘురామ అరాచక పాలనకు పరాకాష్ట అని ఇది ప్రజాస్వామ్యమా లేక రఘురామ 'రాజరిక' పాలననా? అని ప్రశ్నించారు.గతంలో జగన్ ప్రభుత్వం దళితులపై దాడులు చేసి,పథకాలు రద్దు చేసి ఎలాగైతే పతనమైందో నేడు రఘురామ కృష్ణంరాజు వంటి వ్యక్తుల వల్ల కూటమి ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. దళితులను కూటమి ప్రభుత్వానికి దూరం చేసేలా రఘురామ వ్యవహరిస్తున్నారని ఆయన చేస్తున్న పనులు ప్రభుత్వ పతనానికి పునాదులు వేస్తున్నాయని విమర్శించారు.వైస్సార్సీపీ ప్రభుత్వం లో అనంత బాబు నుంచి నేడు కూటమి లో రఘురామ కృష్ణంరాజు వరకు దళితులను చిన్నచూపు చూస్తున్నారని ఆకివీడు దళితులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత శక్తిని ఏకం చేసి అసెంబ్లీలో ఉన్న ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి తెలిసేలా మా పోరాటం ఉంటుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాల మహానాడు నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షులు విస్తాల జయరావు, నరసరావుపేట నియోజకవర్గం యూత్ అధ్యక్షులు సేవా సామేలు,మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం,రాయపూడి కోటి,కొండా ప్రకాష్, వాసుపల్లి భాస్కర్, గేరపాటి మోహన్ రావు,జంగా సీతయ్య, గోదా నీలాంబరం,చార్లీ,న్యాయవాది రమావత్ నందా నాయక్, వాసుపల్లి ప్రసాద్, అంబటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

గురువారం 02 ఏప్రిల్ 2026




**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా....**దొనకొండ నూతన ఎస్సైగా నా.రామకృష్ణ భాద్యతలుఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ నుండి దొనకొండ పోలీస్ స్టేషన్ కి బదిలీ దొనకొండ ఎస్సైగా ఉన్న టీ.త్యాగరాజు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ కి బదిలీ...

## వి.వి. పాలెం ఇన్చార్జి తహసీల్దార్ గా శ్రీనివాసులు

**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**పోకూరి మాల్యాద్రి మండల ఇన్చార్జితహసీల్దార్ గా శ్రీనివాసులు ను నియమించారు .ఈ మేరకు ఉత్తర్వులుఅందాయి. ఇప్పుడు వరకు విధులను నిర్వహిస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్ ను ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు. ప్రస్తుతం ఉలవపాడు తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులును వి.వి.పాలెం ఇంచార్జి తహసీల్దార్ గా బదిలీ చేశారు.

## నారా భువనేశ్వరి ని మర్యాద పూర్వకంగా కలిసిన దారపనేని



**పామూరు, ఏప్రిల్ 1, క్రైం కౌంటర్** కడప జిల్లా ఒంటిమిట్ట సీతా సమేత కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి బుధవారం విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి, నారా దైవాన్ష్ లను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి తో తనకున్న పాత పరిచయాలను దారపనేని నెమరేసుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన నారా భువనేశ్వరిని టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు కుటుంబ సభ్యులు, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప వారి మాధవరెడ్డి, రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప వారి శ్రీనివాసులు రెడ్డి, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ , కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్, పులివెందుల ఇంచార్జి బీటెక్ రవి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు భూపేష్ రెడ్డి, కూటమి నాయకులు, రాజకీయ నాయకులు పలువురు అధికార ప్రతినిధులు, రాజకీయ నాయకులు నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ లోక్‌సభ నుంచి వైసీపీ వాకౌట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించటం కోసం బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. వైసీపీ సభ్యులు బిల్లును వ్యతిరేకిస్తూ సభనుంచి వాకౌట్ చేశారు. లోక్‌సభలో చర్చ సందర్భంగా వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లుకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని నిర్ణయమన్నది రాష్ట్ర ఇష్టమని.. గతంలో హైకోర్టుకు కేంద్రం అఫిడవిట్ ఇచ్చిందని తెలిపారు. ఏపీ సభ్యులు ప్రత్యేక హోదా, పోలవరం నిధులపై మాట్లాడితే బాగుండేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమరావతి రైతులకు ప్లాట్లు ఇవ్వలేదని అన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అమరావతిపై కూటమి ప్రభుత్వం

6లో

## వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా.....** మార్కాపురం జిల్లా కేంద్రంలోని దోర్నాల బస్టాండ్ దగ్గర మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షతన దాతల సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో గోలమారి శ్రీనివాస్ రెడ్డి, వివేకానంద విద్యాపీఠం అధ్యక్షులు పేరం పెద్ద సత్యనారాయణ, శ్రీమతిగుంటక వనజాక్షి చెన్నారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఎన్నో మంచి పనులు చేస్తుందని అదేవిధంగా నేడు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణ ప్రజలకు గ్రామ ప్రజలందరికీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం తిరుణాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మన సంస్కృతిలో ఒక గొప్ప సేవా కార్యక్రమం. ఈ కాలంలో తీవ్ర ఎండల వల్ల ప్రజలు, ముఖ్యంగా ప్రయాణికులు, కూలీలు, పేదవారు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి సమయంలో చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు, మజ్జిగ, పానకాలు అందించడం వాళ్లకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది కేవలం దాహం తీర్చడం మాత్రమే కాదు, మన మనసులోని మానవత్వాన్ని, దయాగుణాన్ని బయటపెట్టే ఒక మంచి అవకాశం కూడా. చిన్న సహాయం అయినా, అది ఒకరి ప్రాణాలకు ఉపశమనం ఇవ్వగలదు. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతుగా చలివేంద్రాల ఏర్పాటులో పాల్గొనాలి.

మన గ్రామం, మన ప్రాంతం చల్లగా ఉండాలంటే మన హృదయాలు కూడా చల్లగా ఉండాలి. ఈ ఎండాకాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవా భావాన్ని చాటుదాం. ఈ కార్యక్రమంలో కోశాధికారి తడికమల్లశ్రీనివాసులు,అనుమల ఆంజనేయులు, నాయీ, పి. చెంచయ్య,పి వి కృష్ణారావు, =ఖ+,బచ్చు సుబ్రహ్మణ్యం భీమవరం వెంకటేశ్వర రెడ్డి గంగిశెట్టి కిరణ్,ణ"మహబూబ్ భాష,చంద్రశేఖర్,




మరియు మానవత సభ్యులు మహిళ సభ్యులు పాల్గొన్నారు....

## ప్రకాశం కళాశాల ఫౌండర్ డా. కె. రామయ్య జయంతి సందర్భంగా నివాళులు





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రముఖ విద్యావేత్త, సంస్థాపకుడు డా. కె. రామయ్య గారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేదికపై కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ డా. కె. శ్రీకాంత్, డా. రామయ్య సతీమణి కె. ధనలక్ష్మి ప్రిన్సిపాల్ సి.హెచ్. రవి కుమార్ లు రామయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గం, విలువలు, మరియు విద్యా రంగానికి చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా. కె. శ్రీకాంత్ , కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ కలిసి కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ డి సెల్‌ను ప్రారంభించి, విద్యార్థులు అభివృద్ధి చేసిన కొన్ని రియల్‌టైమ్ ప్రాజెక్టులను బుధవారం పరిశీలించారు. తదుపరి డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తన తండ్రి డా. రామయ్య దూరదృష్టి, విద్యాపట్ల ఉన్న నిబద్ధత, సంస్థను నిర్మించిన విధానాన్ని వివరించారు. ఈ క్యాంపస్‌లో ప్రతి మూలలో ఆయన విలువలు జీవిస్తూనే ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ డా. కె. శ్రీకాంత్ మాట్లాడుతూ, డా. రామయ్య సేవలు సమాజానికి చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన చూపిన విలువలతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలను మరింత అభివృద్ధి చేయడం ద్వారానే నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్ రవి కుమార్ మాట్లాడుతూ, డా. రామయ్య సంస్థకు కేవలం స్థాపకుడు మాత్రమే కాదు, మార్గదర్శి అని పేర్కొన్నారు. ఆయన చూపిన విలువలు, క్రమశిక్షణ, విద్యాపట్ల ఉన్న నిబద్ధతను కొనసాగించడం ప్రతి అధ్యాపకుడి బాధ్యత అని తెలిపారు. తదుపరి సీనియర్ అధ్యాపకులు తమ సేవా కాలంలో డా. రామయ్య తో ఉన్న అనుభవాలను, జ్ఞాపకాలను పంచుకుని ఆయన గొప్ప వ్యక్తిత్వాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమం అనంతరం కళాశాల సిబ్బందికి భోజనాన్ని ఏర్పాటు చేశారు.

## లబ్ధిదారుల ఇళ్లకు నగదు అందజేత,!ఎంఎల్ఏ ఇంటూరి

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**పట్టణం 9వ వార్డు ప్రకాశంకాలనీ రెవెన్యూ కాలనీలలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. 30 మందికి పైగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లివారికి పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, స్థానిక నాయకులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చదలవాడ ఇమ్మానియేలు, చేవూరి రమేష్, జడ పోతయ్య, వంకాయలపాటి కోటేశ్వరరావు, ఉచ్చులూరి నిరంజన్, పర్సు కోటయ్య, అత్యాల నిరంజన్, గంధం సన్నీ, కంచర్ల గోపి, దామా కోటేశ్వరరావు, అత్తోట మాల్యాద్రి, దూదిపల్లి మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య



విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: హోం మంత్రి అనిత



**విశాఖపట్నం, ఏప్రిల్ 1:** అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినందుకు ప్రధాని నరేంద్ర మోదీకిహోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వల్లే ఇదంతా సాధ్యమైందన్నారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు హోంమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు. అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇది రైతుల త్యాగాలకు, శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితమన్నారు. అమరావతిని అంగుళం కూడా వేరొకరు కదిపే పరిస్థితి లేకుండా కట్టుదిట్టంగా చట్టాలు, శాసనాలతో ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం సొంతమన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా అమరావతిని పునఃప్రతిష్ఠించిన కేంద్ర ప్రభుత్వానికి, మద్దతుగా నిలిచిన అన్ని పక్షాలకు హోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు.

# ప్రకాశం, రెవిన్యూ కాలనీ వాసులకు తీరనున్న కష్టాలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణంలోని 9వ వార్డు ప్రకాశం కాలనీ రెవెన్యూ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు బుధవారం శంకుస్థాపన చేశారు. 22.5 లక్షల రూపాయల ఎస్ సిసబ్ ప్లాన్ నిధులతో 3 రోడ్లు నిర్మించనున్నారు. తమకు రోడ్డు కష్టాలు తీరబోతున్నాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూవారంతా ఆయనకు కృతజ్ఞతలనుతెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పట్టణప్రధాన కార్యదర్శి షేక్ సలాం, స్థానిక నాయకులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చదలవాడ ఇమ్మానియేలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, జియావుద్దీన్, కోట కిషోర్, మురారిశెట్టి సుధీర్, రాయపాటి శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అమరావతిని ఇంచు కూడా కదిలించలేరు: సీఎం చంద్రబాబు



**నెల్లూరు, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వింజమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది రేపు(గురువారం) రాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ౹ా4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



ఇప్పటివరకు రూ.5 వేల కోట్లే ఖర్చు చేసింది. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో బిల్లులో పెట్టాలి. రాజధాని కోసం వేల ఎకరాలు తీసుకోవాల్సిన అవసరం ఏముంది?. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు?. 50 వేల ఎకరాలు ఉండగా.. మరో 50 వేల ఎకరాలు కావాలంటున్నారు. అదనపు భూసేకరణ ఎందుకు?. రాజధాని విషయంలో చంద్రబాబుకు స్పష్టత లేదు' అని అన్నారు.

# అట్టహాసంగా గట్ల విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పామూరు, ఏప్రిల్ 1, క్రైం కౌంటర్** పామూరు మండల పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి, మండల పార్టీ సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కి ఆయన చేసిన సేవలను, కృషిని కొనియాడారు.అనంతరం కేక్ కటింగ్ చేసి ఆప్యాయంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తరువాత దుశ్శాలువ,గజ పూలమాల తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ గంగసాని లక్ష్మి ,జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, అంబటి కొండారెడ్డి,షేక్ చాంద్ బాష, షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, ఇర్రి కృష్ణారెడ్డి,పిరికిటి వెంకట నారాయణ,ముడిమాల అనంతరెడ్డి,కోటపాటి మాలకొండయ్య,కోటపాటి రవి,సూరిపోగు మాల్యాద్రి,పందిటి లక్ష్మి, ఉడుముల మధుసూదన్ రెడ్డి,షేక్ కాలేషా,పాలేటి ప్రేమ్ కుమార్,షేక్ ఖాజావలి,షేక్ రసూల్,పఠాన్ రసూల్ ఖాన్,రుసుం నాయబ్ రసూల్,అద్దంకి బాబు,బత్తుల మస్తాన్ రెడ్డి,చల్లా నారాయణ, చీదనబోయిన గిరిబాబు,నాగి రసూల్, మోరబోయిన ఉపేంద్ర,నల్లగంగుల నాగార్జున,బూసరాజు హరీష్,దూపాటి జగన్,రావుల కొండలరావు,రాచకొండ మధు,షేక్ ఖాసీం పీర,రావుల మధు,యలగపూడి వెంకట్ రావు,యలగపూడి తరుణ్ మరియు సోషల్ మీడియా విభాగం సభ్యులు మర్రి రాజు, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా శాఖల వారీగా సమీక్షిస్తానన్న ఎమ్మెల్యే





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సబ్ కలెక్టర్ కార్యాలయంలో, నియోజకవర్గస్థాయి అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు,సబ్ కలెక్టర్ దావెంర హిమ వంశీ బుధవారంసమీక్షించారు. ఈ సందర్భంగా బడ్జెట్ లో శాఖల వారీగా కేటాయించిన నిధులు, పెండింగ్ పనులు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, అధికారుల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కొన్నిచోట్ల రోగులకు కనీస వసతులు లేవు. తాగునీరు ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఖర్చు చేయకుండా బ్యాంకుల్లో ఉంచుకుంటే ఉపయోగం ఏముంది ? ఒక్కోచోట కాలం చెందిన మందులనుతగలబెడుతున్నారు. గడువు తీరక ముందే, వాటిని ఉపయోగించుకోవాలన్న కనీస ఆలోచన చేయకపోతే ఎలా ? ఆరోగ్యశాఖ అధికారుల తీరు ఇకనైనా మారాలి.ఉలవపాడు, గుడ్లూరు లాంటి పంచాయతీల్లో పారిశుద్ధ్యం దారుణంగా ఉంది. రోడ్ల వెంబడే గుట్టలుగుట్టలుగా చెత్త కనిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారుల్లో మార్పులేదు. చివరికి మెమోలు ఇచ్చినా లైట్ తీసుకుంటున్నారు. ఇలా అయితే ఎలా ? నిధులు అందుబాటులో ఉన్నప్పుడు ఖర్చు చేయటానికి మీకేం ఇబ్బంది ? చివరిసారిగా అవకాశం ఇస్తున్నాను. ఇకనైనా సక్రమంగా పనిచేయకపోతే చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల మధ్య, పొలాలకు వెళ్లే రోడ్లు చిల్లచెట్లతో మూసుకుపోయి ఉన్నాయి. స్మశానాల్లో పరిస్థితి మరీ ఇబ్బందికరం. ఈ మధ్యకాలంలో నేను చెప్పకుండా, ఒక్కచోటైనా జంగిల్ క్లియరెన్స్ చేయించారా ? ప్రజల బాధలు మీకెందుకు కనిపించవు ? పదేపదే చెబుతున్నా.. కొందరు నిర్లక్ష్యంగానే ఉన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు ఇలాంటి సమస్యలపై అడుగుతున్నారు. ఇప్పటికైనా మత్తువదిలి పనులు మొదలు పెట్టండి. పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలపై ఇప్పటినుంచే దృష్టి పెట్టాలి. పాఠశాలలు తెరిచే జూన్ 12 లోగా పనులు పూర్తి చేయండి. పాఠశాలలు, హాస్టల్స్ లో మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి ఒక్క చిన్న ఫిర్యాదు రాకూడదు.దేవాదాయశాఖ అధికారుల వ్యవహార శైలి.. కోపం తెప్పిస్తోంది. కొత్త ఆలయాల నిర్మాణానికి సంబంధించి, ఆయా గ్రామాలప్రజలు సిజిఎఫ్ రూపంలో ఇచ్చిన 35 లక్షల రూపాయలు ఏడాది నుంచి బ్యాంకుల్లోనే ఉన్నాయి. కానీ అధికారులు సకాలంలో ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల... 4 కోట్ల రూపాయల నిధులు రాలేదు. ఆ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఫోన్ చేసినా ఇక్కడ వారు స్పందించలేదు.రెవిన్యూ శాఖపై ఫిర్యాదు అందని రోజు లేదు. ప్రతి మండలంలో ఇలాగే ఉంది. నియోజవర్గ స్థాయిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. తమ దగ్గరకు వచ్చిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే స్పందించాలి. వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపాలి. రైతుల్లో ఆగ్రహం పెరగకముందే రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి.ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటిపై తక్షణం నివేదికలు తయారు చేయండి. పెండింగ్ సమస్యలను గుర్తించి త్వరగా పరిష్కరించండి. నిధులను సక్రమంగా వినియోగించండి. ఇకనుంచి ప్రతి నెలా శాఖల వారిగా సమీక్ష నిర్వహిస్తాను. నియోజకవర్గ ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత నాపై ఉంది. పదేపదే వారిని ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దు. మీరు సక్రమంగా పనిచేసి, వాస్తవ పరిస్థితులపై నాకు నివేదికలను తయారు చేసి ఇస్తే ఉన్నతాధికారులు, మంత్రులతో మాట్లాడి అవసరమైన నిధులు సాధిస్తాను.ఇంకా పెద్ద సమస్యలైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను. అధికారులందరూ బాధ్యతతో, సమన్వయంతో పనిచేసి కందుకూరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు సహకరించాలనీ అధికారులకు సూచించారు.

# రాజధాని అమరావతిపై జగన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు..

**అమరావతి, ఏప్రిల్ 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అడ్డంకులు తొలగిపోయాయి. లోక్ సభలో ఇవాళ(బుధవారం) రాజధాని అమరావతి బిల్లుకు ఆమోదం లభించింది. ఈ వార్తతో తెలుగు రాష్ట్రాల ప్రజలు, రాజధాని ప్రాంత ప్రజలు, కూటమి నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మావిగన్ ప్లాన్–బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్–బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్రాలకు రాజధానులను కేంద్రం నిర్ణయించదని ఆరోపించారు. దేశానికి రాజధాని ఉంటుందని.. కానీ రాష్ట్రాలకు రాజధాని ఉండదంటూ




అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో రాష్ట్రానికి రాజధాని అనే పదమే లేదని చెప్పుకొచ్చారు. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు జగన్. మరోవైపు, ప్రజా రాజధాని అమరావతికి లోక్ సభలోని అన్ని పార్టీలు మద్దతు తెలుపగా.. వైసీపీ మాత్రం వాకౌట్ చేసింది. దీంతో ఆ పార్టీ ఎంపీల తీరుపై కూటమి నేతలు మండిపడుతున్నారు.

క్రైం కౌంటర్
విజయవాడ

## “రాజకీయంగా ఎదుర్కోలేకనే నాపై అసత్య ఆరోపణలు జనసేన సీనియర్ నేత ఎ.ఎన్. బాబు”



ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::: మాజీ ఏం.ఎల్.ఏ.డీ.ఎన్.అర్,వినయ్ లకు రాజకీయ సన్యాసమే అన్న జెనసేన నేత అబ్బిశెట్టి నాగబాబు "రాజకీయంగా ఎదుర్కోలేకనే నాపై అసత్య ఆరోపణలు జనసేన సీనియర్ నేత ఎ.ఎన్. బాబు""ఆర్ధికంగా నన్ను దెబ్బతీశావ్ నీకు రాజకీయ సన్యాసమే మాజీ ఎమ్మెల్యే డి.ఎన్.ఆర్ , వినయ్ లకు కు ఏ.ఎన్ బాబు హెచ్చరిక" అవసరానికి కాళ్లు గడ్డాలు పట్టుకుని ఆర్థికంగా వినియోగించుకుని మోసం చేయడం అతనికి అలవాటని జనసేన సీనియర్ నాయకులు ఏఎన్ బాబు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తనయుడు వినయ్ లు తనపై చేసిన ఆరోపణలపై సింగరాయపాలెంలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేపల చెరువు విషయంలో ఎంతో మోసగించి డబ్బు ఎగ్గొట్టాడని అడిగినందుకు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని తండ్రి కొడుకులు నియోజకవర్గంలో పరపతిని కోల్పోయారని వచ్చే ఎన్నికల్లో పార్టీ సీటు దక్కదన్న అనుమానంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కామినేని నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని దాన్ని చూసి ఓర్వలేక బురదజల్లే చర్యలకు పాల్పడుతున్నారని తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కష్టపడి దిగువ స్థాయి నుండి ఎదిగి ప్రజాసేవలో ఉన్నానని రెచ్చగొడితే సహించేది లేదన్నారు.పిల్లల కేసులో తన ప్రమేయం లేదని తనపై నిందలు వేసి రాజకీయ లబ్ధి పొందటానికి నాసిరక చర్యలకు పాల్పడుతున్నారని డిఎన్నార్ , వినయ్ లు రుజువులు ఉంటే బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పోకల కృష్ణ , మోటేపల్లి హనుమాన్ ప్రసాద్ , వేల్పూరి నానాజీ , వడ్లాని ఆంజనేయులు , పసువులేటి రమేష్ , బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు , పస్సిం శ్రీను , దూసనపూడి సుబ్రహ్మణ్యం , రంగరాజు , పోకల సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతే రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం.

అమరావతి, ఏప్రిల్ 01 క్రైమ్ కౌంటర్ న్యూస్): రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మట్నదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు.మంత్రి లోకేశ్ ట్వీట్ ఇదే..

'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్– నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం– ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర–సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని




నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో ఢిల్లీకి మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఇవాళ రాత్రికి ఆయన దేశ రాజధానికి బయలుదేరనున్నారు. బిల్లుకు సహకరించిన ఎంపీలు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపనున్నారు. గురువారం నాడు రాజ్యసభలో బిల్లుపై చర్చ సమయంలో ఢిల్లీలోనే ఉండనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.

## సీఎం చంద్రబాబు కృషి వల్లే.. లోక్‌సభలో బిల్లు ఆమోదం: మంత్రి నారాయణ



అమరావతి, ఏప్రిల్1: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కృషి వల్లే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం పొందిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి సైతం ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ నేపథ్యంతో అమరావతిలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు

అమరావతి అజేయం..అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు: మంత్రి ఆనం

గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఐదేళ్లపాటు మూడు ముక్కలాట ఆడిందంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాష్ట్ర రాజధానిగా శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు.

ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తూ..

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 14 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి ఆనం వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొలువుదీరిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేల చొప్పున నగదు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

జగన్‌కి బుద్ధి చెప్పాలి?: మంత్రి కొల్లు రవీంద్ర

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దొంగ నాటకాలను గుర్తించి.. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. లోక్‌సభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఏపీ రాజధానిగా అమరావతిని రాష్ట్ర ప్రజలంతా ఆమోదించారన్నారు. 33 వేల ఎకరాల భూములను రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. ఆనాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మేము అనుకూలమని ప్రకటించారని గుర్తు చేశారు.

చాలా నేరాలు.. ఘోరాలు..


ప్రధాని మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొల్లు రవీంద్ర తెలిపారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ చాలా ఘోరాలు, పాపాలు చేశారని వివరించారు. భూములు ఇచ్చిన రైతులు, మహిళలపై లాఠీఛార్జి చేయించారన్నారు. వారిపై అక్రమంగా కేసులు సైతం పెట్టించి జైలుకు పంపించారని చెప్పారు. చివరకు ఆ ప్రాంతంలో పరదాలు కట్టుకుని జగన్ వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాయస్థానం టూ దేవస్థానం అని మహిళలు చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఐదేళ్లలో అడుగు పని కూడా చేయకుండా జగన్.. అమరావతిని చంపేందుకు ఎన్నో కుట్రలు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి మండిపడ్డారు.

వైసీపీ నేతల కుట్రలు, వ్యాఖ్యలు దుర్మార్గం..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అద్భుతమైన అమరావతి ఆవిష్కృతమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉండేలా కట్టుదిట్టమైన చట్టం అవుతుందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని చెప్పారు. వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలు, వారు చేసే వ్యాఖ్యలు దుర్మార్గంగా ఉన్నాయని మంత్రి రవీంద్ర తెలిపారు.

ఇప్పుడెలా ప్రశ్నిస్తారు జగన్..

అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని అభ్యంతరాలు ఎందుకు చెప్పలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. మళ్లీ నేడు అమరావతిపై విషం చిమ్మేందుకు వైఎస్ జగన్ యత్నించారని విమర్శించారు. ఐదేళ్ల పాటు గడ్డి పీకాడా?.. ఇప్పుడు ఎలా ప్రశ్నిస్తారంటూ వైఎస్ జగన్‌పై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్రం అందిస్తున్న సహకారంతో సీఎం చంద్రబాబు అమరావతిలో అభివృద్ధి పనులు చేస్తున్నారని వివరించారు. కేసుల భయంతో గత ఐదేళ్లుగా కేంద్రాన్ని నిధులు కూడా అడగలేక పోయారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.



## నడి రోడ్డుపై వదిలేసిన కాంట్రాక్టర్..

ఆదుకొని మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ ఐ..

ఉత్తరప్రదేశ్ నుంచి బట్టల వ్యాపారం చేసేందుకు తీసుకు వచ్చిన కాంట్రాక్టర్..



ఎన్టీఆర్ జిల్లా.ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్): ఇబ్రహీంపట్నంలో ఉత్తరప్రదేశ్ నుంచి బట్టల వ్యాపారం చేయటానికని తీసుకువచ్చి కొన్ని నెలలు పని చేయించుకుని అతనికి డబ్బులు ఏమి ఇవ్వకుండా మోసం చేసిన కాంట్రాక్టర్ మోసానికి బలైన ఒక అతను వైజాగ్ నుంచి ట్రైన్ ఎక్కితే టికెట్ లేదని ట్రైన్ లో నుంచి దింపేసిన టిసి అక్కడ నుంచి నడుచుకుంటూ మూడు రోజుల నుంచి తినటానికి తిండి లేక చేతిలో డబ్బులు లేక ఎవరినైనా అడగాలంటే తెలుగు భాష రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఇబ్రహీంపట్నం రింగ్ లోకి చేరుకున్న అతనికి ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ, బి లక్ష్మణ్ ఆశ్రయం కల్పించి అతనికి భోజనం పెట్టించి ఒక ఆటో మాట్లాడి రైల్వే స్టేషన్ కి పంపించి అతని ప్రాంతానికి వెళ్ళుటకు అయ్యే డబ్బులు ఇచ్చి రైల్వేస్టేషన్లో టికెట్ కొనివ్వమని ఆటో అతనికి అప్పగించి విజయవాడ పంపించారు ఇలాంటి మానవతా దృక్పథంతో సహాయం చేసే మనసు అందరికీ ఉండదేమో ఇలాంటి అధికారులను అభినందిస్తున్న వాహనదారులు ప్రజాప్రతినిధులు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం..

ద్విచక్ర వాహనదారులకు దిశా నిర్దేశించిన పోలీస్ సిబ్బంది.



ఎన్టీఆర్ జిల్లా. ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01(క్రైం కౌంటర్ డెస్క్):ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ సెంటర్ వద్ద జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు, ట్రాఫిక్, డిసిపి, షరీనా బేగం, సూచనల మేరకు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో మన పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ప్రాణనాష్టం జరగకూడదని అన్ని రహదారుల నలుమూలల భద్రత చర్యలు చేపడుతూ అవగాహన కల్పించాలని సీఐ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం లో అవగాహన నిర్వహించారు ఈ క్రమంలో ట్రాఫిక్, ఆర్ఎస్ఐ, బి లక్ష్మణ్, లా అండ్ ఆర్డర్, ఎస్సై రవివర్మ, ఎస్సై, సత్యవతి, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ కంపల్సరిగా ధరించాలి ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ పెట్టుకొని బెల్టు పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని వాహనాలు నడిపేటప్పుడు వాహనంపై అనుమతికి మించి ప్రయాణం చేయకూడదనిలైసెన్సులు కంపల్సరిగా తీసుకోవాలని లైసెన్సులు లేకపోతే భారీగా జరిమానా విధిస్తామని పోలీస్ శాఖ ఆదేశాలను కంపల్సరిగా పాటించాలని పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది ద్విచక్ర వాహనదారులు పాదచారులు పాల్గొన్నారు.

# క్రై కౌంటర్ సినిమా

గురువారం 02 ఏప్రిల్ 2026


## ఈ చిన్న గింజ ఎండాకాలంలో అమృతానికి మించి పనిచేస్తుందని మీకు తెలుసా?

భారతీయ వంటగదిలో మసాలా దినుసులకు ప్రత్యేక స్థానం ఉంది. అందులోనూ తన అద్భుతమైన సువాసనతో మసాలాల రాణిగా పిలిచే యాలకులు ప్రతి ఇంట్లోనూ దర్శనమిస్తాయి. పాయసం నుండి బిర్యానీ వరకు రుచిని పెంచడమే కాకుండా యాలకులు మన శరీరానికి ఒక శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ఎండలు మండిపోయే ఈ కాలంలో ప్రతిరోజూ ఒక యాలకును నమలడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.

సహజమైన కూలెంట్

యాలకులకు శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన గుణం ఉంది. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు లేదా వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, ఒక యాలకును నోట్లో వేసుకుని ఆ రసాన్ని నెమ్మదిగా మింగడం వల్ల శరీరం లోపల చల్లగా ఉంటుంది. ఇది ఎండ వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తక్షణమే తగ్గిస్తుంది.

నోటి పూతలకు దివ్యౌషధం


చాలామంది కడుపులో వేడి లేదా జీర్ణ సమస్యల వల్ల నోటి పూతలతో బాధపడుతుంటారు. యాలకులలో ఉండే యాంటీ బాక్టీరియల్ గుణాలు ఈ సమస్యను త్వరగా తగ్గిస్తాయి. యాలకుల పొడిని కొద్దిగా తేనెతో కలిపి పూత ఉన్న చోట రాస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది.

శ్వాసకోశ సమస్యలకు నివారణ

వాతావరణ మార్పుల వల్ల వచ్చే దగ్గు, గొంతు నొప్పికి యాలకులు మంచి పరిష్కారం. రాత్రి పడుకునే ముందు యాలకుల పొడిని వేడి నీటిలో కలుపుకుని తాగడం వల్ల గొంతు ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్నవారికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది.

జీర్ణక్రియలో రారాజు

భారీ భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరంగా అనిపిస్తే.. వెంటనే ఒక యాలకును నమలండి. ఇది జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచి, ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది.



గ్యాస్, ఎసిడిటీ సమస్యలతో బాధపడేవారికి యాలకులు ఒక సహజసిద్ధమైన మందు.

బెస్ట్ మౌత్ ఫ్రెషనర్

నోటి దుర్వాసన సమస్యకు యాలకులు మించిన పరిష్కారం లేదు. ఇది కేవలం సువాసనను ఇవ్వడమే కాకుండా దంతాలు, చిగుళ్లలో ఉండే బ్యాక్టీరియాను తొలగించి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

యాలకులు కేవలం వంటకాల్లో వాడే దినుసు మాత్రమే కాదు.. అది మన ఇంట్లోనే ఉండే ఒక మినీ హాస్పిటల్. ప్రతిరోజూ ఒక యాలకును మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఖరీదైన మందుల అవసరం లేకుండానే అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు.



## అందుకే నాకు స్టార్‌డమ్ రాలేదు..

నటుడు రాజశేఖర్ తన సుదీర్ఘ సినీ ప్రయాణం, రాబోయే చిత్రం బైకర్ గురించి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్‌లో మగాడు, అల్లరిప్రియుడు, గరుడవేగ, సింహరాశి, గోరింటాకు వంటి అనేక విజయవంతమైన చిత్రాలు ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. మగాడు 2 పేరుతో రాబోతున్న చిత్రం నిజానికి మగాడు సినిమాకు సీక్వెల్ కాదని, ఆ టైటిల్ తమకు ఇష్టపడి పెట్టుకున్నదే అని స్పష్టం చేశారు. అలాగే, అల్లరిప్రియుడు వంటి సీక్వెల్స్ చేయాలనుకోవడం లేదని, తన వయసుకు తగ్గ పాత్రలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు రాజశేఖర్. అయితే, తాను ప్రస్తుతం నటిస్తున్న యాక్సిడెంట్ సినిమాను తన కుమార్తె శివాని అల్లరిప్రియుడు పార్ట్ 2 లాంటి సరదా చిత్రంగా అభివర్ణించిందని పేర్కొన్నారు రాజశేఖర్. తాను నటించిన బైకర్ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యున్నత ప్రమాణాలతో నిర్మిస్తున్నాయని రాజశేఖర్ ప్రశంసించారు. నిర్మాణ సంస్థ ధైర్యం, రాజీ పడని నిర్మాణ విలువలు అభినందనీయమని కొనియాడారు రాజశేఖర్. యూవీ క్రియేషన్స్ అధినేతలు ఇచ్చిన నంబర్ వన్ రాయల్ ట్రీట్మెంట్ గురించి మాట్లాడారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన రాజశేఖర్ బుల్లెట్ సునీల్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. తన కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని, ప్రేక్షకులు సింహరాశి, గోరింటాకు వంటి చిత్రాలను గుర్తు చేసుకుంటూ తనను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని చెప్పారు. స్టార్‌డమ్ లభించకపోవడానికి గల కారణాలను విలేఖరి ప్రశ్నించగా, తాను ఎప్పుడూ స్టార్‌డమ్, హోదా కోసం సినిమాలు చేయలేదని రాజశేఖర్ వివరించారు. "నెక్స్ట్ సబ్జెక్టు ఏంటి? ఈ సబ్జెక్టు బాగుందే, మనం చేసి ఉంటే బాగుండేది" అన్న కోణంలోనే తన పాత్రలను ఎంచుకున్నానని తెలిపారు. బైకర్ తో పాటు తాను ప్రస్తుతం నటిస్తున్న అన్ని చిత్రాలలో సబ్జెక్టే హీరో అనే సిద్ధాంతాన్ని తాను అనుసరిస్తున్నానని వెల్లడించారు. ఈ విధానం వల్లనే తనకు ఎక్కువ విజయం వచ్చిందని భావిస్తున్నానని అన్నారు. తన భార్య జీవిత, కుమార్తెలు శివాని రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్ సినీ రంగంలో తమదైన గుర్తింపు సంపాదించుకుంటున్నారని, వారి విజయం పట్ల తాను గర్వపడుతున్నానని రాజశేఖర్ పేర్కొన్నారు. బైకర్ చిత్రం నుండి మళ్లీ తన స్టార్‌డమ్ ప్రారంభంకావాలని ఆకాంక్షించారు. బైకర్ ఏప్రిల్ 3న విడుదలవుతుందని, కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్లలో చూడమని ఆయన ప్రేక్షకులను కోరారు.



## సమ్మర్‌లో ఇవి తింటే డీహైడ్రేషన్ ముప్పు..!



రుచి కోసం మనం ఆశగా తినే పచ్చళ్లు, మసాలా దట్టించిన వంటకాలు ఎండల సమయంలో శరీరానికి హాని చేయవచ్చు. వేసవిలో అలసట, నీరసం రాకుండా ఉండాలంటే మనం దూరంగా ఉండాల్సిన ఆ ఎనిమిది రకాల ఆహార పదార్థాల గురించి వివరంగా తెలుసుకుందాం.

భారతీయ భోజనంలో పచ్చళ్లు లేనిదే ముద్ద దిగదు, కానీ వీటిలో ఉండే సోడియం కంటెంట్ శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా చేసి తరచుగా మూత్ర విసర్జనకు దారితీస్తుంది. దీనివల్ల అంతర్గతంగా నీటి నష్టం జరిగి వేసవిలో త్వరగా అలసిపోయేలా చేస్తుంది. అలాగే కారం ఎక్కువగా ఉండే మసాలా కూరలు శరీర ఉష్ణోగ్రతను పెంచి విపరీతంగా చెమట పట్టేలా చేస్తాయి. దీనివల్ల శరీరంలోని ద్రవాలు వేగంగా హరించుకుపోతాయి.

సమతుల్యతకు దెబ్బ..

డీప్ ఫ్రై చేసిన స్నాక్స్, చాట్స్ లో నూనె, ఉప్పు పాళ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేసి శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను దెబ్బతీస్తాయి. మసాలా పాపడ్, ప్యాక్ చేసిన నమ్ కీన్స్ లో కూడా ప్రిజర్వేటివ్స్, ఉప్పు ఎక్కువగా ఉండటం వల్ల అవి శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి విపరీతమైన దాహాన్ని కలిగిస్తాయి. ఇవి తిన్నప్పుడు వెంటనే శక్తి వచ్చినట్లు అనిపించినా, కొద్దిసేపటికే డీహైడ్రేషన్ వల్ల నీరసం వచ్చే ప్రమాదం ఉంది.

చాలామంది ఎండలో కూడా వేడివేడిగా ఛాయ్ లేదా కోల్డ్ కాఫీ వంటి కెఫీన్ పానీయాలు తాగుతుంటారు. కెఫీన్ మూత్ర విసర్జనను పెంచి శరీరంలోని ద్రవాలను బయటకు పంపిస్తుంది. ఇక భారీగా మసాలాలు, నూనె వేసి వండిన నాన్ వెజ్ వంటకాలు కూడా వేసవిలో మంచివి కావు. ఇవి శరీరంలో వేడిని పుట్టించి దాహాన్ని పెంచుతాయి. కాబట్టి ఈ ఎండల సమయంలో వీలైనంత వరకు చలువ చేసే పదార్థాలను తీసుకుంటూ, ఈ ఎనిమిది రకాల ఆహారాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. అప్పుడే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చు.

## క్రికెటర్లలో నాకు ఎవరూ ఫ్రెండ్స్ లేరు..

### ఆసక్తికర విషయాలను వెల్లడించిన అర్జున్ టెండూల్కర్

ఇంటర్నెట్ డెస్క్: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడిగా కెరీర్ ప్రారంభించాడు ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్. కానీ తొలి మ్యాచ్ నుంచే ఎన్నో ట్రోల్స్, విమర్శలు ఎదుర్కొంటూ వస్తున్నాడు. తండ్రికి తగ్గ తనయుడు కాదంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతుంటార. ఈ నేపథ్యంలో తన వ్యక్తిగత జీవితం గురించి అర్జున్ టెండూల్కర్ పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా వచ్చిన సంగతి తెలిసిందే. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో అర్జున్.. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు.

నాకు క్రికెటర్లలో స్నేహితులు అంటూ ఎవరూ లేరు. నాకున్న ఫ్రెండ్స్‌ల్లో చాలా మందికి క్రికెట్ అంటేనే పెద్దగా తెలియదు. వారితో నేను ఎప్పుడూ క్రికెట్ గురించి మాట్లాడను. నాపైన ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. కానీ అవన్నీ నేను పట్టించుకోను. మనసు ప్రశాంతంగా ఉండేందుకు నాకో ప్రత్యేక మార్గం ఉంది. గోవాలో నాకు ఐదు కుక్కలు ఉన్నాయి. వాటితో గడపడం అంటే నాకు చాలా ఇష్టం. వాటితో ఉంటే నాకు సమయమే తెలియదు' అని అర్జున్ వెల్లడించాడు.

ట్రోలింగ్‌పై..

సచిన్ టెండూల్కర్ వారసుడిగా ఉండటంతో అర్జున్‌పై ఎప్పుడూ భారీ అంచనాలు ఉంటాయి. దీనివల్ల సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్, విమర్శలు వస్తుంటాయి. దీనిపై అర్జున్ ఘాటుగా స్పందించాడు. 'విమర్శలంటే నాకు భయం లేదు. ఏదీ ఏమీ జరిగినా నా పని నేను చేసుకుంటూ వెళ్తాను' అని చెప్పాడు. కాగా ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో బుమ్రా, బౌల్ట్ వంటి స్టార్ బౌలర్ల మధ్య అర్జున్‌కు ఎక్కువ



అవకాశాలు రాలేదు. ఇప్పుడు లఖ్‌నవూలో షమీ, మయాంక్ యాదవ్ వంటి వారితో పోటీ పడుతూ సత్తా చాటేందుకు సిద్ధం అవుతున్నాడు.

నాకు ఆదర్శం అతడే.. తన తండ్రి సచిన్ టెండూల్కర్‌ను కాకుండా ఇతర క్రికెటర్లలో ఎవరంటే ఎక్కువ ఇష్టమని అడగ్గా.. ఠక్కున యువరాజ్ సింగ్ పేరు చెప్పేశాడు అర్జున్. 'యువరాజ్ సింగ్ స్పిన్నర్.. నేను పేసర్. అయినా నాకు యువీ అంటే చాలా ఇష్టం' అంటూ నవ్వుతూ సమాధానం చెప్పాడు. లఖ్‌నవూ టీమ్‌లో అర్జున్ బౌలింగ్, బ్యాటింగ్‌లో సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ఇప్పుడు బానే ఉన్నా.. తన గాయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్!

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. న్యూ చండీగఢ్ వేదికగా వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓపెనర్ కూపర్ కనోలీ ఒంటిరి పోరాటం చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. అయితే మ్యాచ్ సందర్భంగా పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయపడ్డ విషయం తెలిసిందే. రషీద్ ఖాన్ బౌలింగ్‌లో అయ్యర్ మణికట్టుకు తీవ్ర గాయమైంది. తాజాగా తన గాయంపై శ్రేయస్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు.నా చేతికి స్వల్ప గాయమైంది. పెద్దది అవ్వొద్దని గట్టిగా కోరుకున్నా. ప్రస్తుతం అంతా బాగుంది. గాయం తీవ్రత కూడా పెద్దగా లేదు. అయితే ఈ మ్యాచ్‌లో హీరో మాత్రం కూపర్ కనోలీనే. అద్భుతమైన టెక్నిక్‌తో మ్యాచ్ ఆడాడు. కనోలీ బాదిన కొన్ని షాట్స్ మాత్రం అద్భుతం. డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్లి చేతి గాయానికి ఐస్ పెట్టుకునే లోపే టపాటపా వికెట్లు పడిపోయాయి. క్రికెట్‌లో ఇలాంటి పరిస్థితులు సహజం. ఏం జరిగినా పోరాటం ఆపొద్దు. కనోలీ అదే చేశాడు. ప్రశాంతంగా ఆడుతూ జట్టుకు విజయాన్ని అందించాడు' అని అయ్యర్ చెప్పుకొచ్చాడు.

గిల్ కెప్టెన్సీ బాగుంది.. అర్ష్‌దీప్ సింగ్ వచ్చి బంతి కాస్త ఆగి వస్తోందని చెప్పాడు. అందుకే మేం బంతిని వీలైనంత త్వరగా పాతబడేలా చేయడానికి ప్రయత్నించాం. విజయ్ కుమార్ వైశాఖ్ గత సీజన్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. అతడు బిగ్ మ్యాచ్ ప్లేయర్. అయితే నేను బ్యాటింగ్ చేసే సమయంలో షార్ట్ లెగ్ ఫీల్డర్‌ను చూసి షాకయ్యాను. ఇంతకుముందు ఏ కెప్టెన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం నేను చూడలేదు. ఈ విషయాన్ని గిల్‌తో కూడా చెప్పాను. శుభ్‌మన్ గిల్ ఇలాంటి అటాకింగ్ ఫీల్డింగ్ సెట్ చేయడం బాగుంది' అని శ్రేయస్ అయ్యర్ వివరించాడు.


Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 . email:kvp6858@gmail.com, website :www.crimecounter.In